సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.63 కోట్లు

అన్నవరం: అన్నవరం సత్యదేవుని హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. 40 రోజులకు గానూ ఫ్లైయింగ్ స్క్వాడ్ ఐ.వి.రోహిత్, ఈవో చక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారుల సమక్షంలో హుండీలను తెరచి లెక్కింపు చేపట్టారు. రూ.1,54,16,599 నగదు, రూ.9,08,862 చిల్లర నాణెలు మొత్తం రూ.1,63,25,461 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. సగటున రోజుకు రూ.4,08,136 ఆదాయం, 38 గ్రాముల బంగారం, 467 గ్రాముల వెండి, పలు విదేశీ డాలర్లు కూడా వచ్చాయి. కార్తికమాసంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా వ్రతాలు నిర్వహించేలా వ్రత పురోహితులతో ఈవో సమావేశం నిర్వహించారు.

గజల్ శ్రీనివాస్ గీతం ఆవిష్కరణ

స్వామివారి గిరిప్రదక్షిణపై గజల్ శ్రీనివాస్ రచించిన గీతాన్ని ఆవిష్కరించారు.

మరమ్మతులకు రూ.5.41 కోట్ల అంచనా

కొత్తపల్లి: అర్నబ్ తుపాను కారణంగా వాకలపూడి నుంచి ఈదటం రోడ్డు వరకు ఆయా ప్రాంతాల్లో ధ్వంసమైన రహదారి తాత్కాలిక మరమ్మతులను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన యు.కొత్తపల్లి మండలంలోని సుబ్బంపేట, కోనపాపపేట వద్ద కోతకు గురైన తీరును పరిశీలించారు. 46 కిలోమీటర్ల పొడవున్న ఈ దారి కాకినాడ రూరల్, యు.కొత్తపల్లి, తొండంగి మండలాల పరిధిలో నేమాం, కొమరగిరి, సుబ్బంపేట, ఉప్పాడ, కోనపాపపేట తీరప్రాంత మత్స్యకార గ్రామాలను జిల్లా కేంద్రం కాకినాడతో అనుసంధానిస్తుందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుబ్బంపేట, కోనపాపపేట ప్రాంతాల్లో అయిదు మీటర్ల లోతు వరకు రహదారి కట్ట కొట్టుకుపోయిందన్నారు. తాత్కాలిక పునరుద్ధరణ పనులకు రూ.5.41 కోట్లు అవసరమని ర.భ.శాఖ అధికారులు అంచనా వేశారు. కలెక్టర్ మాట్లాడుతూ దెబ్బతిన్న రహదారి మత్స్యకార ప్రజలకు, ఆక్వా రైతులకు, అన్నవరం సత్యనారాయణస్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు కీలకమన్నారు. మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఫీజు చెల్లింపునకు 25 వరకు గడువు

కాకినాడ నగరం: పదో తరగతి పరీక్షలకు 2026-27 విద్యా సంవత్సరంలో ఫీజు చెల్లించేందుకు షెడ్యూలు ప్రకటించినట్లు డీఈవో రమేష్ తెలిపారు. రెగ్యులర్, ఒక సారి రాసి తప్పిన విద్యార్థులు అపరాధాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 11 నుంచి 25 వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబరు 2 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 9 వరకు, రూ.500తో డిసెంబరు 15 వరకు గడువు ఉందని వివరించారు.

ఆర్ఎంసీలో పోస్టుల భర్తీకి కోడ్ మినహాయించాలని లేఖ

కాకినాడ కలెక్టరేట్: ఆర్ఎంసీలో పోస్టుల భర్తీకి ఎన్నికల కోడ్ నుంచి మినహాయించాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్.. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు లేఖ రాశారు. ఆర్ఎంసీలో సైంటిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, ఒక ల్యాబ్ అసిస్టెంట్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. కోడ్ రావడంతో నిలిచిపోయింది. పట్టణ స్థానిక సంస్థల్లో కోడ్ ఎత్తేయగా గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అమలులో ఉంది. అత్యవసర పరిస్థితుల నడుమ పోస్టుల భర్తీకి కోడ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు.

ఏమో నాకు తెలియదు.. గుర్తులేదు

- ఆ వీడియో ఏఐ కల్పితమై ఉంటుంది
- పోలీసుల ఎదుట అంబటి బుకాయింపు

కిర్లంపూడి: మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల రోజు పోలీసులపై దురుసుగా వ్యవహరించిన కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మంగళవారం విచారణకు హాజరయ్యారు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి తొలుత చేరుకున్న ఆయన ర్యాలీగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు నడిచివస్తామన్నారు. పోలీసు అధికారులు ఆయనను కారులో రావాలని సూచించారు. సుమారు గంటన్నరపాటు పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్, తమై ఉంటుందని, దానిలో ఉన్న వ్యక్తి తాను కాదని రాంబాబు చెప్పినట్లు సమాచారం. కేసులో ఏ-2, వైకాపా నాయకుడు జక్కంపూడి గణేష్ మీతో ఉన్నారా అన్న పోలీసుల ప్రశ్నకు అక్కడున్న వేలమందిలో గుర్తించలేదని చెప్పినట్లు సమాచారం.



విచారణకు హాజరై వస్తున్న మాజీమంత్రి అంబటి రాంబాబు, చిత్రంలో ముద్రగడ గిరిబాబు, దవులూరి దొరబాబు

సీఐలు బి.తిరుపతిరావు, వైఆర్‌కే శ్రీనివాస్, గీతారామకృష్ణ, సూర్యఅప్పారావు తదితరులు ఆయనను విచారించారు. పోలీసులు 126 ప్రశ్నలు అడగ్గా చాలావాటికి తెలియదు, గుర్తులేదని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. ముద్రగడ భౌతికకాయానికి గౌరవ వందనం చేయనివ్వకుండా పోలీసులను నెట్టివేయడానికి మీకు ఎవరు సహకరించారని ప్రశ్నించగా వేలమందిలో ఎవరున్నారో తెలియదంటూ బదులిచ్చారు. పోలీసులను నెట్టివేస్తున్న దృశ్యాల వీడియోను ల్యాప్‌టాప్‌లో అంబటికి చూపించగా ఇదంతా ఏఐ కల్పితమై ఉంటుందని, దానిలో ఉన్న వ్యక్తి తాను కాదని రాంబాబు చెప్పినట్లు సమాచారం.

వేధించడమే పనిగా వ్యవహరిస్తున్నారు..

రాజకీయ కక్షతో తమను వేధించడమే పనిగా సీఎం చంద్రబాబు, లోకేశ్ వ్యవహరిస్తున్నారని అంబటి ఆరోపించారు. ముద్రగడ ఉన్నంతకాలం ఇబ్బందులకు గురిచేసి మృతిచెందిన తర్వాత ప్రభుత్వం తరపున గౌరవ వందనం చేస్తామంటే ఏ కుటుంబం అంగీకరిస్తుందన్నారు. ముద్రగడ కుటుంబం వద్దన్నా పోలీసులు గౌరవవందనం చేసేందుకు సిద్ధమయ్యారని, అక్కడే ఉన్న తాము అడ్డుకున్నామన్నారు. తనపై అనేక కేసులు నమోదు చేశారని, ఈడీ కూడా ప్రశ్నించిందని, అయినా భయపడట్లేదన్నారు. ఈ కేసులో తనను అరెస్టు చేసే అవకాశం లేదని, ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో చర్యలకు ఉపక్రమిస్తే కోర్టులో తేల్చుకుంటానన్నారు. ప్రత్తిపాడు, పెద్దాపురం నియోజకవర్గాల వైకాపా సమన్వయకర్తలు ముద్రగడ గిరిబాబు, దవులూరి దొరబాబు పాల్గొన్నారు.

బంగారు దుకాణంలో భారీ చోరీ

రూ.10 లక్షల నగదు, 3 కిలోల వెండి అపహరణ

మసీదుసెంటర్(కాకినాడ): కాకినాడలో బంగారు దుకాణంలో భారీ చోరీ జరిగింది. అర్ధరాత్రి వేళ గుర్తుతెలియని దుండగుడు చొరబడి రూ.10 లక్షల నగదు, 3 కిలోల వెండి కడ్డీలను చోరీ చేశాడు. దీనిపై మూడో పట్టణ పోలీసులు మంగళవారం చోరీ కేసు నమోదు చేశారు. నగరంలోని గోల్డ్‌మార్కెట్ సెంటర్‌లో షికాల్గర్ మున్నా, జె.సతీష్‌లు నేషనల్ గోల్డ్ టెస్టింగ్ షాప్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ బంగారు, వెండి పాత ఆభరణాలు మెల్టింగ్ చేస్తారు. ఈ నెల 9న రాత్రి 10 గంటలకు వారు దుకాణాన్ని మూసి షట్టర్‌కు తాళాలు వేసి ఇంటికి వెళ్లిపోయారు. తర్వాత రోజు మంగళవారం ఉదయం 7.30 గంటలకు యజమానులు దుకాణానికి రాగా షట్టర్‌కు తాళం లేదు. లోపలకు వెళ్లి చూడగా రూ.10 లక్షలు నగదు, పాత వెండికి సంబంధించిన సుమారు రూ.3 లక్షలు విలువజేసే 3 కిలోల మెల్టింగ్ బార్స్ చోరీకి గురైనట్లు గుర్తించారు.

మాస్క్ పెట్టుకుని.. సైకిల్‌పై వచ్చి..

బాధితుడు మున్నా ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని కాకినాడ డీఎస్పీ దుర్గారావు, త్రీటౌన్ సీఐ కేవీఎస్ సత్యనారాయణ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించారు. సీసీ కెమెరాల్లోని దృశ్యాలను చూడగా, సుమారు 35 ఏళ్ల వ్యక్తి సైకిల్‌పై వచ్చి చోరీకి పాల్పడినట్లు ప్రాథమింగా నిర్ధారించారు. నిందితుడు ముఖానికి మాస్క్ ధరించాడని, రాడ్డుతో తాళం పగలకొట్టాడని పోలీసులు తెలిపారు. అతడిని పట్టుకునేందుకు 4 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పంచాయతీ ఎన్నికల సక్రమ నిర్వహణే లక్ష్యం

కాకినాడ నగరం: పంచాయతీ ఎన్నికల సక్రమ నిర్వహణే లక్ష్యంగా స్టేజ్-1 అధికారులు పనిచేయాలని కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు కోరారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం సంచాయతీ ఎన్నికల నిర్వహణపై స్టేజ్-1 అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీపీవో వి.రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్డీవో పాల్గొని ఎన్నికల ప్రక్రియ విధి, విధానాలపై వివరించారు. పంచాయతీ ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమైందన్నారు. నామినేషన్ల ప్రక్రియ నుంచి ఎన్నికల నిర్వహణ వరకు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని చెప్పారు. డీపీవో రవికుమార్ మాట్లాడుతూ స్టేజ్-1 అధికారులు సమర్థంగా పనిచేసి విధులకు న్యాయం చేయాలన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		16,000
పాతకాయ:	గుండేరా	26,000
	గటగట	23,000
కొత్తకాయ:	గుండేరా	23,000
	గటగట	22,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		19,000-21,000
కొత్త (పచ్చి) కాయ		16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	257-00

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph. 81422 92071.

BUILDING CONSTRUCTION

Laying BT & CC Roads, Land Scaping works, Building Construction, Electrical & Plumbing works. Sree Gayatri Dev, ✆ 9618057636

JOBS

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు కనీసం 1 సం॥ అనుభవం కలిగిన 10 వతరగతి అర్హత గల సెక్యూరిటీ గార్డులు, ఇంటర్‌మీడియెట్ అర్హత గల సూపర్‌వైజర్లు కావలెను. సెక్యూరిటీ గార్డుకు రూ. 14000/- & సూపర్‌వైజర్‌కు రూ. 15000/- జీతం ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించగలరు. Contact Cell: 88865 19121, 79815 71333.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ మా నూతన బ్రాంచ్ కాకినాడలో కమీషన్‌పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. Contact Cell: 80962 27889.

EENADU Classifieds

కాకినాడలో ఆఫీస్ నందు Work చేయుటకు టెలికాలర్స్, మార్కెటింగ్ కొరకు M/F కావలెను. జీతం 12 నుండి 15 వేలు Contact Cell: 80740 71177.

రాజమండ్రి మాఎలక్ట్రానిక్స్ షోరూంలో పనిచేయుటకు 10th చదివిన బాయ్స్ కావలెను. జీతం+ ESI+ PF కలదు. ✆ 94947 11544, 99488 65936.

క్యూఫ్యూర్ హోమ్‌కేర్, దిల్‌సుఖ్ నగర్. వృద్ధులను చూసుకోవడానికి 24 గంటలు ఉండే కేర్‌టేకర్ కావలెను. ఉచిత బోజనం & వసతి కల్పించబడును. జీతం: 15,000-30,000. ✆ 9666796641

SECURITY GUARDS

రాజమండ్రిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను, 10వ తరగతి చదివిన అభ్యర్థులు కావలెను. జీతం: 14,234/ 8 గంటలు/ 26 రోజులకు, ESI, PF, బోనస్, లీవ్, గ్రాట్యుటీ మరియు క్యాంటీన్ సౌకర్యం కలదు. ప్రతి 6 నెలలకు ఒకసారి జీతం. రూ.300 నుండి 400 వరకు పెంచబడును. శ్రీనివాస్: 9154466069, 9848548538.

పిఠాపురం దగ్గరలో హాస్పిటల్‌కు లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం 11 వేలు, మేల్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం 15 వేలు. Cell: 97057 67888.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-25** పై॥
అసపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తలు బ్లాక్-లిస్టులో ఉంచే అవకాశం ఉంది/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం కాకినాడ | బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న వ్యక్తులకు తెలియజేయునదేమనగా పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, వారు తమ రుణ ఖాతాలకు సంబంధించిన బకాయి మొత్తమును చెల్లించడంలో విఫలమయ్యారు. కావున వారు తమ బకాయి మొత్తము మరియు ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించి తనఖా ఉంచబడిన ఆభరణములను **తేది.28.12.2026 లోపు** విడిపించుకోవలసినదిగా కోరడమైనది. ఒకవేళ వారు అలా చేయని యెడల బ్యాంక్ నిబంధనల ప్రకారం ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ యొక్క సంపూర్ణ విచక్షణ మేరకు సదరు ఆభరణములను ఋణగ్రహీత ఖర్చుతో బ్యాంక్ బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును.

నడకుదురు బ్రాంచ్ (13822). ఫోన్: 63026 66927

క్ర.సం	లోన్ యొక్క తేది	లోన్ నెంబర్	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	బకాయి (రూ)
1.	30.04.2025	164067999702	బింగిన లోవళ్లి, తండ్రి: కె. సత్యనారాయణ, 21-174A, BC కాలనీ, గురజాసపల్లి, కరప మండలం, గురజాసపల్లి, తూ.గో.జిల్లా, ఆం.ప్ర-533016.	రూ.5,103/-
2.	03.03.2025	180392192383		రూ.30,615/-

తేది: 11.11.2026, ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9490992552

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)క 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తిఆస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి** పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర వేర్‌హౌసింగ్, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. **వేరొక చిరునామా:** మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర వేర్ హౌసింగ్, **ఆఫీస్ చిరునామా: సంప్రదించవలసిన వారు: మేనేజింగ్ పార్టనర్ : శ్రీ బాల గాంధీరాజు జంపాన,** తండ్రి: నరసింహరాజు, డి.నెం.2-62-8, పెద్దిరెడ్డివారి వీధి, శాంతినగర్, కాకినాడ-533004. **హామీదారులు: 1) శ్రీ బాల గాంధీరాజు జంపాన,** తండ్రి: నరసింహరాజు, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. **2) శ్రీమతి పద్మావతి జంపాన,** భర్త: బాల గాంధీరాజు, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. **3) శ్రీ సాయిరాజ్ జంపాన,** తండ్రి: బాల గాంధీరాజు, 65-9-1/సి, గర్ల్స్ పాలిటెక్నిక్ ఎదురుగా, మెహర్‌నగర్, కాకినాడ-533003. **4) శ్రీ సీజన్స్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్: శ్రీ బాల గాంధీరాజు జంపాన,** తండ్రి: నరసింహరాజు, ప్లాటు నెం.59, అమర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, కావూరి హిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500034.

డిమాండ్ నోటీసు తేది: 01-07-2022 **డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: రూ.6,00,06,891/-**

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.06-11-2026 నాటికి **రూ.11,94,90,075/- + తేది.06.11.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు: ఆస్తి ఐడి : SBIN8911995166

తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కాకినాడ సబ్ రిజిస్ట్రీ, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ పట్టణం, సూర్యరావుపేట గ్రామం, విద్యుత్ నగర్, బ్లాకు నెం.68, వార్డు నెం.29, కొత్త సర్వే నెం.180లోని ఎ.14.65 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఉత్తరం వైపున మధ్య భాగంలోని ఎ.3.02 సెంట్లు విస్తీర్ణంలో 1560 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి ఐడియల్ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్ సొసైటీ పాలక మండలి వారిచే ఎగ్జిక్యూట్ చేయబడిన తూర్పు గోదావరి జిల్లా, కాకినాడకు చెందిన శ్రీ జంపాన సాయిరాజ్, తండ్రి: బాల గాంధీరాజు గారి పేరున కలదు. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3193/2019 తేది:28-03-2019 ప్రకారం) హద్దులు మరియు కొలతలు: తూర్పు:** 195.6 అ॥లు - ఐడియల్ కాలేజికి చెందిన స్థలం, **ఉత్తరం :** 70 అ॥లు - నాన్సీ వీధి (మున్సిపల్ రోడ్డు), **దక్షిణం:** 70 అ॥లు - ఐడియల్ కాలేజ్ ద్వారా నిర్వహించబడుచున్న స్థలం, **పడమర :** 206 అ॥లు - ఐడియల్ కాలేజ్ ద్వారా నిర్వహించబడుచున్న స్థలం. **పైన తెలిపిన హద్దులలోని 1560 చ.గ.ల ఖాళీ స్థల విస్తీర్ణం అన్నీ ఈజిమెంట్ హక్కులు మరియు ఉమ్మడి దారులు మొ॥ వాటితో కలదు.**

రిజర్వు ధర : రూ.4,68,00,000/- **ధరావత్తు : రూ.46,80,000/-** **బిడ్ పెంపుదల : రూ.50,000/-**

ఇ-వేలం తేదీ : 27-11-2026 **సమయం : ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 11-11-2026 నుండి 26-11-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయిండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) బిడ్డర్లు గమనించవలసినది ఏమనగా, వేలంలో పాల్గొనే వ్యక్తి విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడిన తర్వాత, డెట్ రికవరీ ట్రిబ్యునల్ (DRT) / అప్పెలేట్ ట్రిబ్యునల్ (DRAT) / హై కోర్టు / సుప్రీం కోర్టు నుండి ఈ విషయంలో మంజూరు చేయబడిన స్టే / స్టేటస్ కో కారణంగా బ్యాంకుకు పంపిన వేలం విక్రయ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని / రిఫండ్ చేయాలని కోరే తదుపరి క్లెయిమ్ ఏదీ బ్యాంక్ ద్వారా స్వీకరించబడదు. విక్రయ ప్రక్రియను పూర్తి చేయడానికి మరియు పరిష్కారం కోసం బ్యాంక్ సంబంధిత వేదికలలో దీనిని తగిన విధంగా సూచిస్తుంది.
3) విజయవంతమైన బిడ్డర్ ఆస్తిని తన పేరిట బదిలీ చేయడం కోసం అయ్యే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఖర్చులు, రుసుములు, GST మొదలైన అన్నీ అవసరమైన ఖర్చులను భరించాలి.
4) బకాయి ఉన్న విద్యుత్ ఛార్జీలు, నీటి కనెక్షన్ ఛార్జీలు, మునిసిపల్ పన్నులు, ఇతర భూమి మరియు భవన పన్నులు, సొసైటీ ఛార్జీలు, రుసుములు, GST మొదలైన అన్నీ చట్టబద్దమైన / చట్టబద్ధం కాని బకాయిలను ఎవరికైనా చెల్లించడం అనేది కేవలం విజయవంతమైన బిడ్డర్ యొక్క ఏకైక బాధ్యత మాత్రమే.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

తేది:06-11-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచి, సికింద్రాబాద్

ఇ.నం. 5-9-76, 2వ & 3వ అంతస్తులు, ప్రభాత్ టవర్స్, అమరావతి LHO ఎదురు, చాపెల్‌రోడ్, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్-500001.
ఇ-మెయిల్: id: team1samb.sec@sbi.co.in, ఫోన్: 040-23251941

స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకము ప్రకటన

అనుబంధం-IV-A

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 9(1) మరియు రూల్ 8(6)లతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకము ప్రకటన.

ఋణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **M/s శ్రీ గణేశ్వర రైస్ ఐకినకు దిగువ తెలిపిన మరియు దీని గ్యారంటర్(ల)వే ప్రాతినిధ్యం వహించబడుచున్నది. (1) M/s శ్రీ గణేశ్వర రైస్ ఐకినకు ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ శ్రీ మనుకొండ సత్తిరెడ్డి,** D.No. 3-1/3/1, కెనాల్ రెడ్, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా-533343. **(2) శ్రీ మనుకొండ సత్తిరెడ్డి తండ్రి మనుకొండ రామమూర్తి, కే.శే. మనుకొండ పద్మావతి భర్త మనుకొండ సత్తిరెడ్డి,** D.No. 16-62, మెయిన్‌రోడ్, లక్ష్మీనారాయణ టెంపుల్ దగ్గర, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా-533343 వారి యొక్క చట్టబద్ద వారసులు. **(3) శ్రీ యరకరెడ్డి శ్రీధర్ రెడ్డి, తండ్రి వై.సుబ్బారెడ్డి, గ్యారంటర్,** D.No. 16-11, కచేరి చావిడి దగ్గర, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా-533343. **(4) శ్రీ మనుకొండ సత్తిరెడ్డి, తండ్రి మనుకొండ రామమూర్తి, మేనేజింగ్ పార్టనర్,** D.No. 16-62, మెయిన్‌రోడ్, లక్ష్మీనారాయణ టెంపుల్ దగ్గర, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా-533343. **(5) శ్రీమతి రొండ సుస్మిత, భర్త ఆర్.శ్రీనివాస రెడ్డి, గ్యారంటర్** GF-C, శాంత సౌది అపార్ట్‌మెంట్స్, ఆర్‌టిసి కాలనీ, 3వ రోడ్, పంట కాలువ రోడ్, వెంకటేశ్వరపురం, విజయవాడ, కృష్ణాజిల్లా-520010. **6. శ్రీ మనుకొండ సత్తిరెడ్డి తండ్రి మనుకొండ రామమూర్తి, గ్యారంటర్,** D.No.16-62, మెయిన్ రోడ్, లక్ష్మీనారాయణ టెంపుల్ దగ్గర, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా-533343. **7.శ్రీమతి రొండ సుస్మిత భర్త ఆర్. శ్రీనివాసరెడ్డి, కే॥శే॥ మనుకొండ పద్మావతి, భర్త: ఎం. సత్తిరెడ్డి, గ్యారంటర్,** D.No.16-62, మెయిన్ రోడ్, లక్ష్మీనారాయణ టెంపుల్ దగ్గర, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా యొక్క చట్టబద్ధవారసులు. **8. శ్రీ మనుకొండ సత్తిరెడ్డి,** 47-1-14/1, ఉషోదయ కాంప్లెక్స్, దానవాయిపేట, రాజమండ్రి-533103, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర. వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌నకు రావల్సిన బకాయి **30.09.2026 నాటికి రూ. 42,98,79,732/- (నలభై రెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల డెబ్భై తొమ